క్లుప్తంగా

రేపు వాహనాల వేలం

కల్వకుర్తిరూరల్: వివిధ దాడులలో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఫోర్ వీలర్ వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జిల్లెల వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఆవరణలో వేలం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు.

ప్రతిజ్ఞ దివస్‌ను విజయవంతం చేయండి

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న ప్రతిజ్ఞ దివస్‌ను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు దేవన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతిజ్ఞ దివస్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బోరు డ్రిల్లింగ్

తిమ్మాజిపేట: మండలంలోని ఎదిరేపల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తలెత్తడంతో మంగళవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి బోరు డ్రిల్లింగ్ చేయించారు. దీంతో నీరు పుష్కలంగా రావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాజు, యాదగిరి, శ్రీశైలం లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల మరమ్మతుకు చేయూత

కల్వకుర్తిరూరల్: మండలంలోని సుద్దకల్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. వర్షం పడితే పైకప్పు నుంచి నీరు కారడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాల మరమ్మతుకు తనవంతు సహాయంగా మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు రూ.10 వేలు మంగళవారం ఉపాధ్యాయురాలు నస్రీన్‌బేగానికి అందజేశారు. కార్యక్రమంలో మొగులాల్, రామస్వామి, ఆంజనేయులు, సాయిలు, బాలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. మంగళవారం మొత్తం 160 పశువులకు టీకాలు వేసినట్లు సిబ్బంది తెలిపారు. మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బంది వెంకటేష్, గోపాలమిత్ర, సూరిబాబు, నర్సింహ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



కల్వకుర్తిరూరల్: మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన రైతులు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌ను కలిసి తమ భూములు తమకే దక్కేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని జాగీర్‌దార్లకు చెందిన భూములను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు భూకబ్జాకు పాల్పడ్డారని వివరించారు. బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు.

యూనిఫాం పంపిణీ చేయాలి

కోడేరు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత యూనిఫామ్స్‌ను పంపిణీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలలు తెరచి ఆరు నెలల కావొస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి యూనిఫామ్స్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



తెలకపల్లి: రుణాలు సకాలంలో చెల్లించాలని ఐకేపీ ఏపీఎం నిరంజన్ అన్నారు. మంగళవారం మండలంలోని కమ్మరెడ్డిపల్లిలో మహిళా సంఘాల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 25 సంఘాలు ఉన్నాయన్నారు. కోళ్ల పెంపకం, ఎంబ్రాయిడరీ అనేక చిన్నచిన్న కుటీర పరిశ్రమలతో ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మహిళాలు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి



నాగర్‌కర్నూల్‌లో సర్వే వివరాలు తెలుసుకుంటున్న గోపాల్‌నాయక్



తాడూరు మండలం గోవిందాయిపల్లిలో సర్వేలో పాల్గొన్న ఎంపీడీఓ బ్రహ్మచారి

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా డిప్యూటీ చీఫ్ ఎడ్యుకేటివ్ ఆఫీసర్ గోపాల్‌నాయక్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సర్వే వివరాలను ఎంపీడీఓ వెంకటరాములును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సర్వే సంబంధించిన ఫారాలు ఎలా భద్రపరిచారో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. మండలంలోని గోవిందాయిపల్లిలో సర్వేను ఎంపీడీఓ బ్రహ్మచారి పరిశీలించారు. సిబ్బంది పాల్గొన్నారు.

బల్మూర్: తప్పులు లేకుండా కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఎంపీడీఓ రాఘవులు సూచించారు. మండలంలోని తుమ్మెన్‌పేటలో ఆయన ఇంటింటి సర్వేను పరిశీలించి ఎన్యూమరేటర్లకు సూచనలు చేశారు.

పెద్దకొత్తపల్లి: పెద్దకార్పాములలో సర్వేను తహసీల్దార్ జేకే మోహన్ పరిశీలించారు. ప్రజలు సహకరించాలని కోరారు. పలు అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

అతిథి అధ్యాపకులకు న్యాయం చేయాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: అతిథి అధ్యాపకులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని, సభ్యుడు చారగొండ వెంకటేష్‌ను ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందంగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 సంవత్సరాల నుంచి 1654 మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారని వివరించారు. ఇచ్చిన హామీ మేరకు రూ.42 వేల జీతం ఇవ్వాలని కోరారు.

వర్షపు నీటిని ఒడిసి పట్టుకుందాం



ఉప్పునుంతల: వర్షపు నీటిని ఒడిసి పట్టుకుందామని ప్రత్యేకాధికారి బాలస్వామి కోరారు. ఐసీఐసీ ఫౌండేషన్ ద్వార రెండు నెలల కిందట మండలంలోని పెనిమిళ్ల ప్రాథమిక పాఠశాలలో రూ. 2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను మంగళవారం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారితోపాటు గ్రామస్తులు పరిశీలించారు. పాఠశాల పైకప్పు నుంచి వర్షపు నీటిని వృథాపోకుండా పైపుల ద్వార పక్కన ఏర్పాటుచేసిన నీటి నిల్వ సంపునకు కలిపారు. సంపుకు పైబాగాన చేతి పంపు లాంటి పరికరాన్ని అమర్చడంతో సంపులోని నీటిని అవసరమైనప్పుడు తోడుకునే విధంగా ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామస్థులు కొ్ట్ర విజయ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



చారకొండ: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహద చేస్తాయని ఎస్‌ఐ శంషోద్దీన్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన వ్యాపారులు, నాయకులు, ఆయా గ్రామాల గ్రామస్తులతో కలిసి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో సమావేశం అయ్యారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దాతలు, నాయకులు ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో వ్యాపారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

లింగాల: ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్‌ఐ నాగరాజు కోరారు. మండలంలోని అంబట్‌పల్లి ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, సోషల్ మీడియాపై ఎస్‌ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంక్ ఖాతా, ఓటీపీ, పాన్ నంబర్లు చెప్పొద్దన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ వార్తలను నమ్మి మోసపోవద్దన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టాలన్నారు. పోలీసు సిబ్బంది ఊశన్న, వెంకటేశ్వర్లు, నాను, లక్ష్మణ్‌పాగర్, చంద్రగౌడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గదులను పూర్తిచేయాలి

కోడేరు: ప్రభుత్వ పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించిన గదులను వెంటనే పూర్తి చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిర్మించారన్నారు. ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

విద్యార్థుల నిరసన



వెల్దండ: భోజనంలో పురుగులు వస్తున్నాయని మంగళవారం పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బాలుర బీసీ వసతి గృహం విద్యార్థులు నిరసన తెలిపారు. ఉడకని అన్నం పెడుతున్నారని వార్డెన్ పట్టించుకోవడంలేదని వాపోయారు. విషయం తెలుసుకున్న మండల ప్రత్యేక అధికారి ఖాజా నిజామ్ అలీతో పాటు అధికారులు అక్కడకు చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పారు. నాణ్యమైన భోజనం అందిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్‌తో పాటు విద్యార్థులు ఉన్నారు.

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

తాడూరు: పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పత్తికి క్వింటాల్ రూ.15 వేలు ఇవ్వాలన్నారు. పత్తి వ్యాపారుల కాంటాలను తూనిక కొలతల అధికారులు తనిఖీ చేయాలన్నారు. తూకంలో దళారులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కాశన్న, నాయకులు ఆంజనేయులు, వెంకటస్వామి, శ్యాంసుందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ



విచారణ చేస్తున్న అధికారులు

అచ్చంపేట: మండలంలోని పలకపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై మంగళవారం పంచాయతీ అధికారులు విచారణ చేపట్టారు. ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టేందుకు వచ్చిన డీఎల్‌పీఓ ప్రసాద్ బృందం ఫిర్యాదుదారులతో సమావేశం అయ్యారు. రికార్డులు తీసికెళ్లి విచారణ చేపడుతామని అధికారులు చెప్పగా గ్రామంలో జరిగిన అవినీతి, అక్రమాలపై స్థానిక పనులు విజిట్ చేసిన తర్వాత రికార్డులు తీసుకెళ్లాలని గ్రామస్తులు పట్టుబట్టారు. మూడు ఫిర్యాదులకుగాను అధికారులు రెండు ఫిర్యాదులపై విచారణ చేసేందుకు ముందుకు రాగా మరో ఫిర్యాదు ఎందుకు పరిగణంలోకి తీసుకోలేదని నిలదీశారు. ఒక పంచాయతీ కార్యదర్శిని తప్పించేందుకు ఉన్నతాధికారులు కుట్ర చేస్తున్నారని గ్రామస్తులు విచారణ అధికారుల ముందు ఆరోపించారు. అధికారులతో వాగ్వివాదానికి దిగడంతో కొంత సేపు గందరగోళం వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం తర్వాత అధికారులు ఫిర్యాదు దారుల సమక్షంలో విచారణ మొదలు పెట్టారు. ఒక్కో ఫిర్యాదును పరిగణంలోకి తీసుకొని ఎంబీలు, రికార్డులు, బిల్లులను పరిశీలించారు. మొత్తం విచారణ అనంతరం జిల్లా అధికారులకు నివేదిక సమర్పిస్తామని అధికారులు వెల్లడించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంత మంది కార్యదర్శులు, స్పెషల్ అఫీసర్లు హాజరు కాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

బీజేపీతోనే రైతుల సంక్షేమం



కల్వకుర్తిరూరల్: బీజేపీతోనే రైతుల సంక్షేమం సాధ్యమని భారతీయ కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల పెట్టుబడి కోసం కిసాన్‌సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను కొరత లేకుండా అందిస్తుందన్నారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, నర్సింహ, శేఖర్‌రెడ్డి, బాలస్వామి, జంగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెద్దకొత్తపల్లి: మండలంలోని వెనచర్ల ఉన్నత పాఠశాలలో 1997–98వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థి నాగపూర్ గ్రామానికి చెందిన కృష్ణయ్యకు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.7వేలు ఆర్థికసాయం అందజేశారు. సుధాకర్‌రెడ్డి, కే భాస్కర్‌రెడ్డి, డి రాజు, కే సలేశ్వరం, ఎండీ ఖాదర్, ఆంజనేయులు, వెంకటేష్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: మండల కేంద్రానికి చెందిన మునీరుద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. 1986–87 వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం బాధిత కుటుంబానికి రూ.26500లు అందజేశారు.

ఎంపీ డీకే అరుణకు వినతి



ఊర్కొండ: ముదిరాజ్‌లను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం ఆ సంఘం నాయకులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎంపీ డీకే అరుణను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీ చేయడంలేదని విన్నవించారు. ఎంపీ స్పందిస్తూ జిల్లా మత్స్యశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు, యాదగిరి, హరి, శివుడు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం



ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేటలో వెలిసిన పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆలయ పూజారులు దత్తుశర్మ, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస శర్మ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్ల ఆహ్వానం

నాగర్‌కర్నూల్‌రూరల్: గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల 2024 సంవత్సరానికిగాను నాగర్‌కర్నూల్ జిల్లాలోని 464 గ్రామ పంచాయతీలకు సంబంధించి బ్యాలెట్ పేపర్లు ముద్రించుటకు అనుభవం కలిగిన ప్రింటింగ్ ప్రెస్ యజమానుల నుంచి షీల్డ్ టాప్ కవర్ టెండర్‌లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి రమ్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి గలవారు ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో టెండర్‌లు దాఖలు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

సర్వేతో ప్రజలు గందరగోళం



నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌నర్సింహ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవనంలో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల గణన సర్వేలో అధికారులు ప్రజలను అడుగుతున్న ఆధార్‌కార్డు, పాన్ కార్డు, భూమిపాసుబుక్కు, రేషన్‌కార్డు తదితర వివరాలను సేకరించడం సరైంది కాదన్నారు. సంక్షేమ పథకాలకు కోత పెట్టడానికి ఇలాంటి సమాచారాన్ని అడుగుతున్నారని ప్రజల్లో తీవ్రమైన ఆందోళన గందరగోళం నెలకొన్నదని దీనిపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు హెచ్ ఆనంద్‌జీ, వార్ల వెంకటయ్య, కేశవులుగౌడ్, ఎస్‌ఎండీ పాయాజ్, టి నర్సింహ, విజయుడు, చంద్రమౌలి, కొమ్ము భరత్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన



చారకొండలో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న తహసీల్దార్ తదితరులు

కల్వకుర్తిరూరల్: వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఇతర రెవెన్యూ అధికారులపై దాడి అమానుషమని తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, కార్యదర్శి ప్రమోద్‌కుమార్‌లు అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ పిలుపుమేరకు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఆర్‌డీఓకు వినతిపత్రం అందజేశారు. భవిష్యత్‌లో ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కవిత, పీఎన్‌జీఓ సంఘం నాయకులు లింగం తదితరులు పాల్గొన్నారు.

చారకొండ: వికారాబాద్ కలెక్టర్‌పై దాడి చేయడం అమానుషం అని తహసీల్దార్ సునీత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ సిబ్బందితో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్, రెవెన్యూ అధికారులపై దాడి చేయడం అప్రజాస్వామ్యం అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విద్యాధరి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, ఆర్‌ఐలు భరత్, రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఈ సాయిరాం

పెద్దకొత్తపల్లి: వెనచర్ల నుంచి గన్యాగుల వరకు 4 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం కోసం పంచాయతీరాజ్ శాఖ ఏఈ సాయిరాం, మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్‌లు మంగళవారం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.3.40 కోట్ల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. రోడ్డు సర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, రవికుమార్, వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, పర్వతాలు, రాములు, శంకర్ పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న ఆర్ శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఎన్నికల సమయంలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని డీవైఎఫ్‌ఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు ఆరోపించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన డీవైఎఫ్‌ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిక్లరేషన్ ప్రకటించిన 5 అంశాలలో ఏ ఒక్కటి అమలుకాలేదన్నారు. కార్యక్రమంలో ఐద్వ సంఘం జిల్లా కార్యదర్శి కందికొండ గీత, నాయకులు అశోక్, నాగపూర్ మధు, ఆంజనేయులు, కురుమయ్య, మహేష్, బద్రి, శివ, వినోద్, అనీల్, సుల్తాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



అచ్చంపేట: శ్రీశైలం ఉత్తరద్వారమైన ఉమామహేశ్వర ఆలయాన్ని మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకమర్చనలు చేశారు. ఆలయ మర్యాదాలతో చైర్మన్ బీరం మాధవరెడ్డి, అర్చకులు వీరయ్యశాస్త్రి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అదే విధంగా నిత్యాన్నదానికి రూ.25వేలు విరాళం అందజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు.

మత్స్యకార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మత్స్యకార్మిక సంఘం మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డబ్బ ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా రాములు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఆంజనేయులు, పి ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా పి స్వామి, హెచ్ జగన్‌మోహన్, కోశాధికారిగా ఎన్ స్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మత్స్యకార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలపై ప్రత్యేక శ్రద్ధ



ఉప్పునుంతల: వైద్యసేవలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు తదితర విషయాలను వైద్యాధికారిణి స్వప్నను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు స్టాఫ్‌నర్సులను డిప్యూటేషన్‌పై పీహెచ్‌సీకి పంపిస్తామన్నారు. పలు సూచనలు సలాహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

లింగాల: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ హెచ్చరించారు. మండలంలోని దారారం, రాయవరం పాఠశాలలను మంగళవారం ఎంఈఓ సందర్శించారు. ఈ సందర్భంగా యూపీఎస్ దారారంలో ఎఫ్‌ఏ–2, ఎస్‌ఏ–1, సీసీ రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. రాయవరంలో విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

ఆపరేటర్లకు అవగాహన సదస్సు

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మీసేవ కేంద్రాల ఆపరేటర్లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సేవలకు రుసుము తీసుకోవాలని అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మేనేజర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నాగర్‌కర్నూల్ క్రైం: వివాహిత అదృశ్యంమైన ఘటనలో మంగళవారం కేసు నమోదైనట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన వివాహిత శిల్ప ఈ నెల 11న గుడికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఎక్కడా వెతికినా ఆచూకీ తెలువలేదు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

బిజినేపల్లి: మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన మణెమ్మ(31) మంగళవారం అనుమానాస్పదంగా మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన మణెమ్మకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చాయి. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే మహిళను ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలో మృతి చెందింది. ఇదిలా ఉండగా మణెమ్మ మృతిపై తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ సయ్యద్ అలీ తెలిపారు.

విలువలతో కూడిన జర్నలిజానికి గుర్తింపు



నూతన కమిటీ సభ్యులతో నాయకులు

కొల్లాపూర్: విలువలతో కూడిన జర్నలిజానికి సమాజంలో గుర్తింపు ఉంటుందని, ప్రజల పక్షాన జర్నలిస్టులు నిలబడాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ అన్నారు. మంగళవారం కొల్లాపూర్‌లోని లోటస్ ఫంక్షన్‌హాల్‌లో ఆ సంఘం నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రెస్‌అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గోలి సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి రాములు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్ణయ్య, రాష్ట్ర నాయకులు బాలస్వామి, రాంరెడ్డి, శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు విజయ్‌కుమార్‌గౌడ్, బాలకృష్ణ, మాధవరావు, కృష్ణయ్య, శ్యామ్ ఉన్నారు.

నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

నియోజకవర్గ అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సురేష్, పుల్లయ్య, ఎం.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా బొల్గం వెంకటస్వామియాదవ్, సంయుక్త కార్యదర్శులుగా రాములు, వీరబాబు, నాగేంద్రంలను ఎన్నుకున్నారు. అదేవిధంగా కోశాధికారిగా కురందాసు నర్సింహ, కార్యవర్గ సభ్యులుగా బచ్చలకూర కురుమయ్య, వెంకటరెడ్డి, బత్తుల రాము, బాల్యనాయక్, రాజశేఖర్, ఇమామ్, నరేష్ కుమార్‌లు ఎన్నికయ్యారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349 టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083
నాగర్‌కర్నూల్ జి. సంపత్ కుమార్ - 88865 67081
కొల్లాపూర్ వై. కురుమూర్తి - 79979 58205
అచ్చంపేట/కల్వకుర్తి యం. విజయ్ - 99630 23777

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

యాడ్స్ మేనేజర్
9951602829
పి. మధుసూదన్‌గౌడ్ : 90100 06785